క్లుప్తంగా

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ. 50 వేల విరాళం



దాతకు విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఏఈఓ

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విజయవాడకు చెందిన బొడ్డులూరు శ్రీనివాస్ బుధవారం రూ. 50,116 విరాళంగా అందజేశారు. ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

అయ్యప్పకు ప్రత్యేక పూజలు



పూజలందుకున్న అయ్యప్ప స్వామి

జంగారెడ్డిగూడెం రూరల్ : గురవాయిగూడెంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం విశేషంగా అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. అయ్యప్ప ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సేవలందించారు.

క్షేత్రంలో రెండోరోజు సాగిన ఆలయ శుభ్రత



శ్రీవారి ఆలయంలో మొక్కలున్న ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్న సేవకులు

ద్వారకాతిరుమల : చినవెంకన్న క్షేత్రంలో రెండోరోజు బుధవారం సైతం ఆలయ శుభ్రత కార్యక్రమం జరిగింది. శ్రీ భ్రమరాంబిక సేవా సమితి, శ్రీ వద్దిపర్తి పద్మాకర్‌కు చెందిన గుడి-బడి శిష్య బృందం, తమిళనాడుకు చెందిన జగద్గురు సేవా బృందం సభ్యులు సుమారు 250 మంది ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దేవాలయ పరిసరాలను, దర్శనం క్యూలైన్లు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. దేవాలయ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులను ఆలయ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

ఇళ్ల నిర్మాణాలకు రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలి



కొయ్యలగూడెంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్రంలో ఇళ్లు నిర్మించుకుంటున్న నిరుపేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల నిర్మాణానికి రూ.1,80,000 మంజూరు చేయడం హర్షణీయమని, అయితే నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్న నేపథ్యంలో ఆ మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ కార్యదర్శి ఎస్‌కే బాజీ, మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నాయకుడు కారం రామన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జుంగా బాబ్జి, ఎస్.గిరి, మట్టా రామకృష్ణ పాల్గొన్నారు.

మణికంఠుని జన్మదినోత్సవం



ప్రత్యేక అలంకరణలో మణికంఠుడు

కొయ్యలగూడెం : అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కొయ్యలగూడెంలోని కన్నాపురం రోడ్‌లో ఉన్న స్వామి అయ్యప్ప మందిరంలో అర్చకులు గుడిపూడి శేషాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి పదునెట్టాంబడి అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి అన్న సమారాధన జరిపారు. బయ్యన్నగూడెం గ్రామంలోని అయ్యప్ప స్వామి మందిరంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జగ్జీవన్‌రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జంగారెడ్డిగూడెం : సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడానికి, దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిరస్మణీయుడని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలీజా ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 6వ వార్డు కౌన్సిలర్ నేకూరి కిషోర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాలు వద్ద ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి, ఏలూరు రోడ్ ఈ-సేవా కేంద్రం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి భారత ఉప ప్రధానిగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నతమైన వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని, అవకాశాలే లేవనుకునే నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్ చైర్మన్‌లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీరత్నం, చింతలపూడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాతకుంట్ల రవికుమార్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ పి.గిరిబాబు, పార్టీ పట్టణాధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు, కౌన్సిలర్లు దిర్శిపాము ధనలక్ష్మి, సంకు సురేష్, ఉగ్గం ప్రసాద్, చిటికెల అచ్చిరాజు, లోకవరపు వెంకటేశ్వరరావు, కనుమూరి లావణ్య, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సీ పేట ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, షెడ్యూల్ క్యాస్ట్ సంఘాల(దళిత సంఘాల) సారథ్యంలో ఏలూరు రోడ్డులో గల జగ్జీవన్ సెంటర్ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గెడా జగ్గారావు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతికి బాబూ జగ్జీవనరామ్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. పలువురు న్యాయవాదులు జగ్జీవనరామ్‌కు నివాళులర్పించారు.

జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ప.గో.జిల్లాల అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువజన సంఘం అధ్యక్షులు జొన్నకూటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చింతలపూడి : బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్దనున్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పీఏసీఎస్ చైర్మన్ ఆతుకూరి సుబ్బారావు, సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు, ఎస్సై డి హరికష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు సీహెచ్ జ్ఞానారెడ్డి, ఎయిమ్ జిల్లా నాయకులు కాకర్ల సత్యన్నారాయణ, పిట్టా వేణు, బండి ఆశీర్వాదం, కాంతారావు, జైపాల్, పలువురు దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. దళితుల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ పాటు పడ్డారని కొనియాడారు. మండలంలోని పలు గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు జరిగాయి. పట్టణంలో జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్ నుంచి కొత్త బస్టాండ్ వరకు డప్పులు మోగిస్తూ ప్రదర్శన జరిపారు. బోసుబొమ్మ సెంటర్, ఫైర్ స్టేషన్ సెంటర్లలో మానవహారంగా ఏర్పడి సంబరాలు చేసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాటూరి చక్రధరరావు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొయ్యలగూడెం : భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్‌రామ్ నేటి రాజకీయ నేతలకు, ప్రజాప్రతినిధులకు ఆదర్శనీయులు అని ఎంపీపీ గంజిమాల రామారావు పేర్కొన్నారు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం బుధవారం కొయ్యలగూడెం-కొవ్వూరు రోడ్డులో ఉన్న ఆయన విగ్రహం వద్ద నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, ఏలేటి భాస్కర్, చిడిపి రవి, శంకు కొండ, దూలపల్లి కాంతారావు, పూనం కన్నయ్య, కైక వరపు గోపి తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట : మండలంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. తడికలపూడి గ్రామ సచివాలయంలో జెడ్పీటీసీ కడిమి రమేష్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ భారత తొలి ఉపప్రధానిగా దేశానికి అనేక సేవలందించారని, సమసమాజ స్థాపనకై కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి రజని శ్రీనివాస్, ఎంపీటీసీ గంగుల కడియాలు, ఉప సర్పంచ్ కోలా విష్ణు, వార్డ్ మెంబర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి బుధవారం కుక్కునూరులో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రాయి సత్యనారాయణ మాట్లాడుతూ, అట్టడుగు స్థానం నుంచి స్వాతంత్ర్య సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా జగ్జీవన్‌రామ్ ఎదిగిన తీరు ఎందరికో ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేల్పుల శ్రీనివాస్, పసుపులేటి సత్యనారాయణ, పేట ఈశ్వరయ్య, సూదిపాక కొండయ్య, కొన్నె లక్ష్మయ్య, మడకం నాగేశ్వరావు, నాగరాజు, రాము, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్ : సంఘ సంస్కర్త, కులరహిత సమాజం కోసం కృషి చేసిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాలను పోలవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. గూటాల గ్రామంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పోలవరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో గూటాల సర్పంచ్ ఎస్.ప్రసాద్, ఎంపీటీసీ దెగపాటి హరిరామకృష్ణ, పి.శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. టి.నరసాపురం, కేతవరం, బందంచర్ల, అప్పలరాజుగూడెం, మక్కినవారిగుడెం గ్రామాలలో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు మాట్లాడుతూ నేటి యువత జగజ్జీవన రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



జంగారెడ్డిగూడెంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా



చింతలపూడిలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



కామవరపుకోటలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ రమేష్



కుక్కునూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



కొయ్యలగూడెంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రేపటినుంచి మరింతగా ప్రజలతో మమేకం

- ఈనెల 7 నుంచి 20 వరకు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్
- కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని ఎమ్మెల్యేలు బాలరాజు, ఎలీజా పిలుపు

బుట్టాయగూడెం : ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక సొసైటీ కళ్యాణ మండపంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పోస్టర్‌లను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రధానమైన నినాదం 'మా నమ్మకం నువ్వే జగన్' అందుకే ఈ నినాదాన్ని కూడా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఒక ప్రధాన అంశంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ప్రజల జీవితాల్లో అనూహ్యమైన మార్పులను తెస్తూ బాధ్యతగా సేవలందించడంలో ముందున్నామని అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పార్టీ తరపున సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై పని చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పూర్తి అవగాహన కలిగించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, ఎంపీటీసీలు సవలం కోటేశ్వరరావు, మొడియం వెంకమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీఎస్ నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక అరుంధతీ నగర్ వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బాలరాజు పాల్గొని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జంగారెడ్డిగూడెం : ఈ నెల 7వ తేదీ నుంచి జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని చింతలపూడి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నియమితులైన సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆయా సచివాలయాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న వారిని కలిసి గత ప్రభుత్వ పాలన, ఈ ప్రభుత్వ పాలనపై వివరిస్తారన్నారు. సంవత్సర కాలంలో ఎన్నికలు రాబోతున్నాయని, ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి ప్రతిపక్షాలు కుట్రలకు తెరలేపాయన్నారు. వాటి కుట్రలు, కుంత్రాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించేలా వారి మన్ననలు పొందుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై, ఆ ఇంట్లో అందించిన లబ్ధికి సంబంధించిన మెటీరియల్ చదివి వినిపిస్తారన్నారు. వారి మద్దతుతో ఇంటికి స్టిక్కర్ అంటించి వస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్‌లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీరత్నం, పార్టీ పట్టణాధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు, చింతలపూడి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తాతకుంట్ల రవికుమార్ , షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, వైసీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ పి.గిరిబాబు, కౌన్సిలర్లు దిర్శిపాము ధనలక్ష్మి, సంకు సురేష్, ఉగ్గం ప్రసాద్, చిటికెల అచ్చిరాజు, లోకవరపు వెంకటేశ్వరరావు, కనుమూరి లావణ్య, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి

కామవరపుకోట : పారదర్శకంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పందు జగదీష్ అన్నారు. బుధవారం మండలంలో కామవరపుకోట కొత్తూరు, కొండగూడెం, తాడిచర్ల గ్రామ సచివాలయాల పరిధిలో గృహసారథులకు 'మా నమ్మకం నువ్వే జగన్' ప్రచార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ సాగర్, మండల సచివాలయాల కన్వీనర్ పందు ప్రసన్న, పట్టణ కన్వీనర్ షేక్ మేరా సాహెబ్, జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, ఎంపీటీసీ బొల్లు వెంకట సత్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కే కరిముల్లా, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చింతలపూడి : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఉర్లగూడెం, వెంకటాపురం, శివపురం, నామవరం, తిమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిట్లు అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.యువరాజు, మాజీ జెడ్పీటీసీ చేపూరి ఖాదర్ బాబు, నరుకుళ్ళ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి నాయకులు ప్రసంగించారు. జగనన్న సచివాలయాల మండల కన్వీనర్ నూకల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గొడ్డాటి నాగేశ్వరావు, ఎంపీపీ గంజిమాల రామారావు, పట్టణ కన్వీనర్ సంకు కొండ, ఏలేటి భాస్కర్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లింగపాలెం : గ్రామ సచివాలయ పరిధిల్లో ఈనెల 7 నుంచి ప్రారంభించే మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి వైఎస్సార్ పీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సచివాలయ ఇన్‌చార్జి అన్నపనేని శాంతరావు పిలుపునిచ్చారు. బుధవారం ఈ కార్యక్రమానికి సంబంధించి మఠంగూడెం, తోచలకరాయుడుపాలెం, ధర్మాజీగూడెం గ్రామాలలో కిట్లను కన్వీనర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, మండల వైఎస్సార్‌సీపీ ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్, సర్పంచ్ పి ప్రసాద్, కొత్తూరి మౌనిక, చలగుళ్ల రవిబాబు, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్, గ్రామ ఉప సర్పంచ్‌లు లక్కపాం శ్రీనివాసరావు, జాస్తి నారాయణరావు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెంలో పోస్టర్‌లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు తదితరులు



జంగారెడ్డిగూడెంలో పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా



కామవరపుకోటలో కిట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉర్లగూడెంలో కిట్లు అందచేస్తున్న దృశ్యం



కొయ్యలగూడెంలో బ్రోచర్లు విడుదల చేస్తున్న పార్టీ నాయకులు



ధర్మాజీగూడెంలో కిట్లు అందిస్తున్న కన్వీనర్లు

బ్రాహ్మణులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

జంగారెడ్డిగూడెం : బ్రాహ్మణులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు చిలుకూరి సాయిబాబు అన్నారు. జంగారెడ్డిగూడెంలో బుధవారం నిర్వహించిన పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణులు ఐకమత్యంతో సంఘటితమై అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. బ్రాహ్మణులు రాజకీయ రంగంలో ప్రవేశించాలన్నారు. నిస్వార్థ రాజకీయ సేవలు అందించే బ్రాహ్మణ సామాజిక వర్గం వారికి రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వారు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. సభ్యులందరి సహాయ సహకారాలతో త్వరలోనే సంఘ నూతన భవన నిర్మాణం ఏర్పాటు చేసుకొంటామని, అలాగే జంగారెడ్డిగూడెంలో సంస్కృత, వేద పాఠశాలలు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తిన్నాబొట్ల. రామకృష్ణ, మధనంబేడు, కృష్ణప్రియ, లంక వెంకట నాగ కుమార్, గన్నవరపు మాధవరావు, జిల్లా యువజన విభాగ సభ్యులు, చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కుచిబొట్ల. రాము, ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.



సాయిబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పరిషత్ సభ్యులు

ఒంటరితనం భరించలేక ఆత్మహత్య

ఏలూరు టౌన్: ఏలూరు శివారు వట్లూరు శౌరిపురానికి చెందిన వ్యక్తి ఒంటరితనాన్ని భరించలేక తీవ్ర మానసిక వేదనతో తాను నివాసం ఉంటోన్న షెడ్డులో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెయింటర్ దేవరకుంట హనుమంతరావు (34) గతంలో రెండు పెళ్లిళ్లు చేసుకోగా.. భార్యలు అతనితో విడిపోయారు. కొంతకాలంగా ఒంటరి తనాన్ని భరించలేక బుధవారం తన రేకుల షెడ్డులో ఫ్యాన్‌కు హనుమంతరావు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

పోలవరం రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ తెలిపారు.

సైన్ డ్రమ్ ఏర్పాటు

పోలవరం రూరల్ : కొత్తపట్టిసీమ గ్రామ సమీపంలో ఆర్అండ్‌బీ రోడ్డు మలుపులో రేడియం స్టిక్కరింగ్‌తో కూడిన డ్రమ్‌లను హెచ్చరిక బోర్డులుగా పోలీసులు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, డీఎస్పీ కె.లతాకుమారి ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టినట్లు ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. ఈ ప్రదేశంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. వాహన చోదకులు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, అతివేగంగా వెళ్లడం గాని, మద్యం మత్తులో వాహనాలు నడపడం గాని చేయరాదన్నారు. కార్యక్రమంలో సీఐ కె.విజయబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

జంగారెడ్డిగూడెం రూరల్: మైసన్నగూడెంలో హత్యాయత్నానికి గురైన తోణం చిన్ని (30) గుంటూరులో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈనెల 2న ఒకే కుటుంబానికి చెందిన తోణం శివ, తోణం చిన్ని, వీరి కుమారుడు మంగరాజులపై వేగవరం గ్రామానికి చెందిన కొప్పర్తి రామకృష్ణ రాడ్‌తో కొట్టి గాయపర్చిన ఘటన పాఠకులకు విదితమే. గాయపడిన ముగ్గురిని వైద్యం కోసం గుంటూరు తరలించారు. ఈనెల 2న శివ మృతి చెందగా, చిన్ని బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. వీరి కుమారుడు మంగరాజుకి చికిత్స అందిస్తున్నారు.